# మంత్రి కోమటిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భం గా ఈరోజు హైదరాబాదులోని మి నిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రిని కలిసి బోకే అందజేసి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపిన నల్గొండ మున్సి పల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూ టీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పలువు రు కా ర్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు.

అదే విధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్ర తినిధులు, మాజీ ప్రజా ప్రతినిధు లు, పార్టీ శ్రేణులు మంత్రిని కలిసి బొకే అందజేసి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. రాష్ట్ర రోడ్లు,భవనాలు సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నల్గొండ ఫ్రూట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ ఇంతియాజ్ హుస్సేన్ మాట్లాడు తూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే జన హృదయ నేత అని అన్నారు. జిల్లా అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకొని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫ్రూట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరీష్, కార్యద ర్శి జాఫర్, ఉపాధ్యక్షుడు కృష్ణ, అబ్దుల్ గఫూర్, సర్వర్ బాబా,సమీ, ఉమర్,రహీం, కలీం, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.









# యాదగిరిగుట్టలో సీఎం రేవంత్

## వేద పాఠశాల సహా రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సీఎం

## మొదట అభివృద్ధి పనుల శంకుస్థాపన.. తర్వాత నారసింహుడి దర్శనం చేసుకున్న సీఎం

## ఉదయం 8:45 నుండి 10:56 గంటలకు వరకు పర్యటించిన సీఎం





యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా దాదాపుగా రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. మొదట హెలికాప్టర్ లో హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 8:45 గంటలకు యాదగిరిగుట్టలోని టెంపుల్ సిటీ చేరుకున్న సీఎం రేవంత్.. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీ స్వామితో కలిసి వేద పాఠశాల పనులకు భూమి పూజ చేశారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం సరిగ్గా ఉదయం 9:37 గంటలకు సరస్వతీ స్వామీజీతో కలిసి సీఎం రేవంత్ భూమి పూజ చేశారు. అనంతరం కొండపైన చేపట్టే కల్యాణ మండపం, దీక్షాపరుల సదనం, మెట్ల మార్గానికి పైకప్పు, ప్రధానాలయ వాయువ్య దిశలో ఏర్పాటు చేసే మెట్ల మార్గానికి వేద పాఠశాల ప్రాంగణంలో ఒకేచోట ఏర్పాటు చేసిన శిలాఫలకాలను మంత్రులతో కలిసి ఆవిష్కరించి పనులు ఆరంభించారు. అనంతరం రోడ్డు మార్గంలో టెంపుల్ సిటీ నుండి కొండపైకి వెళ్లి నరసింహస్వామిని దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ప్రధానాలయ తూర్పు రాజగోపురం నుండి త్రితల గోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించిన సీఎం రేవంత్ కు ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యుల అర్చకత్వంలో అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసిన సీఎం రేవంత్.. గర్భగుడికి అభిముఖంగా ఉన్న స్వర్ణ ధ్వజస్తంభానికి పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలోకి వెళ్లి స్వయంభూ నారసింహుడిని దర్శించుకున్నారు. అనంతరం ప్రధానాలయ ముఖ మంటపంలో అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి చతుర్వేద ఆశీర్వచనం చేయగా.. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో భవానీ శంకర్, చైర్మన్ నరసింహమూర్తి కలిసి లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి విగ్రహాలను బహూకరించారు. అనంతరం ఆలయ సిబ్బందితో ఫొటో దిగి పశ్చిమ రాజగోపురం గుండా ఆలయం వెలుపలికి వచ్చారు. అనంతరం రోడ్డు మార్గంలో టెంపుల్ సిటీలో హెలిప్యాడ్ వద్దకు చేరుకుని.. ఉదయం 10:56 గంటలకు హెలికాప్టర్ లో హైదరాబాద్ తిరుగు ప్రయాణం అయ్యారు. ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ధార్మిక అడ్వయిజర్ రామ్మూర్తి గోవింద హరి తదితరులు ఉన్నారు.

# కర్నాటకలో ఘోర ప్రమాదం

## ఒకే కుటుంబంలో ఐదుగురు దుర్మరణం

**ప్రజా దీవెన, కలబురగి:** అది తెల్ల వారుజాము సమయం రోడ్డుపై ప్ర యాణం ప్రశాంతంగా సాగుతోంది. మరికొద్ది సేపట్లో వారు అనుకున్న గమ్యస్థానానికి చేరుకోవాల్సి ఉం ది. కానీ విధి ఆ కుటుంబంపై పగబ ట్టింది. ఒకే ఒక్క క్షణం ఊహించని ప్రమాదం రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. కర్నాటక సరి హ ద్దుల్లో జరిగిన ఒక ఘోర రోడ్డు ప్ర మాదం ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని బలితీసుకుంది.

### అర్ధరాత్రి వేళ లారీ రూపంలో ముంచుకొచ్చిన మృత్యువు

కర్నాటకలోని లాడ్లాపూర్ సమీ పంలో ఈ విషాద ఘటన చోటు చే సుకుంది. వేగంగా దూసుకెళ్తున్న ఒక క్రూజర్ వాహనం, అంతే వేగం తో ఎదురుగా వస్తున్న లారీని బ లంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగి న తీవ్రతకు క్రూజర్ వాహనం పూర్తి గా నుజ్జునుజ్జయ్యింది.వాహనంలో ఉన్నవారంతా లోపలే చిక్కుకుపో యారు.

### ఒకే కుటుంబంలో తీరని విషాదం

ఈ భీకర ప్రమాదంలో ఒకే కుటుం బానికి చెందిన ఐదుగురు అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ క్షణంలో అక్కడ మిగిలింది కేవలం ఆక్రందనలు మాత్రమే కావడం గ మనార్హం.మృతులుగా క్యాష్వార్, హుస్సేన్ షా,మహబూబ్ అలీ, ర సూల్ బీ,ఫాతిమా అలీలుగా గు ర్తించారు. ప్రమాద సమాచారం అం దుకున్న వెంటనే పోలీసులు ఘట నా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకు ని, కేసు నమోదు చేసి దర్యాప్తు జ రుపుతున్నారు. మితిమీరిన వేగ మే ఈ ప్రమాదానికి కారణమని ప్రా థమికంగా భావిస్తున్నారు. ఒకే కు టుంబానికి చెందిన ఐదుగురు క న్నుమూయడంతో వారి స్వగ్రామం లో తీవ్ర విషాద ఛాయలు అలు ముకున్నాయి. ప్రయాణాల్లో కాస్త అజాగ్రత్తగా ఉన్నా ఎంతటి ప్రమా దం జరుగుతుందో అనడానికి ఈ ఘటనే నిదర్శనంగా నిలుస్తోందని పోలీసులు పేర్కొంటున్నారు.

# కొత్తపల్లి లో కరెంట్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి



**శాలిగౌరారం :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఎన్జీ కొత్తపల్లి గ్రామంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు రావుల శ్రీనుకు చెందిన రెండు గేదెలు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. వివరాల్లోకి వెళితే, రావుల శ్రీను ప్రతిరోజూ మాదిరిగానే పశువులను మేతకు తీసుకెళ్లాడు. పొలం గట్టు వద్ద తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో రెండు గేదెలు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన గేదెల విలువ సుమారు లక్షా 80 వేల రూపాయలు ఉంటుందని బాధిత రైతు శ్రీను కన్నీటి పర్యంతమయ్యాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. “తెగిపడిన తీగలను వెంటనే సరిచేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. మాకు న్యాయం చేయాలి” అని బాధిత కుటుంబం డిమాండ్ చేశారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో బిగ్ టివి యాజమాన్యం దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలం గాణ పిసిసి అధ్యక్షులు, ఎ మ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై బి గ్ టివి అసత్య కల్పిత కథనాలను ఖండిస్తూ శనివారం బిగ్ టివి యా జమాన్యం దిష్టిబొమ్మను బీసీ సం ఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. బడుగులను అవమానించే బిగ్ టీ వీ ఛానల్ ను తెలంగాణలో బ్యాన్ చేయాలని పిలుపుని చ్చారు. బీసీ లను రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేస్తున్న అగ్రకుల మీడి యా సంస్థ యాజమాని వెంటనే పిసిసి అధ్యక్షునికి క్షమాపణలు చె ప్పాలని డిమాండ్ చేశారు. బీసీ ల పై విషం చిమ్ముతూ బిగ్ టీవీ చేసి నటువంటి డిజాస్టర్ పిసిసి అధ్య క్షుడు అని అనడంలో అంతర్యం ఏ మిటని ప్రశ్నించారు. బీసీలను పార్టీ పదవులలో ప్రభు త్వ పదవుల్లో మానసికంగా ఇబ్బం ది పెడుతూ వ్యక్తిత్వ హననం చే స్తున్న అగ్రకుల మీడియా సంస్థ వెంటనే పిసిసి అధ్యక్షునికి బిగ్ టి వి యాజమాన్యం క్షమాపణలు చె ప్పాలని బీసీ సంఘాల నేతలు, కుందారం గణేష్ చారి,గుజ్జ కృష్ణ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తా టికొండ విక్రమ్ గౌడ్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నీతి నిజా యితీ గల నాయకుడు బొమ్మ మ హేష్ కుమార్ గౌడ్ పై కొంతమంది అగ్రకులాల నాయకులు కొంతమం ది మీడియా సంస్థలు అడ్డం పెట్టు కొని బీసీలను కుట్రలు చేసి వ్యక్తి త్వ హరణం చేసి చిన్నచూపు చూ సే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. శని వారం హైదరాబాదులోని బషీర్ బాగ్ చౌరస్తాలో అగ్రకుల మీడియా బిగ్ టీవీ సంస్థ యాజమాన్యం వ నం విజయ రెడ్డి దిష్టిబొమ్మను బీసీ సంఘాలు కుల సంఘాలు విద్యార్థి యువజన మహిళా సంఘాలు సం యుక్తంగా దగ్ధం చేశారు.

# తుంగతుర్తి మండలం కొత్తగూడెం శివారులోగుర్తు తెలియని శవం లభ్యం

## ఎస్సై క్రాంతి కుమార్

ప్రజా దీవెన, తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామ శివారు లో గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు, శనివారం విలేకరులతో మాట్లాడుతూ సాయంత్రం నాలుగు గంటలకు ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని గ్రామస్తుల ద్వారా సమాచారము రాగా అక్కడికి వెళ్లి చూడగా సుమారు 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మారోజు వీరన్న విగ్రహం క్రింద ఉన్న స్థలము (షెడ్) లో చనిపోయి ఉన్నాడు అని తెలిపారు .కాగా చనిపోయిన వ్యక్తి గురించి చుట్టూ ప్రక్కల విచారణ చేయగా ఎలాంటి ఆచూకీ లభించ లేదని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించ లేదని ఎస్ఐ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చి మార్చూరి గదిలో భద్ర పరిచినట్లు తెలిపారు. మృతుడు ఆకు పచ్చ, తెలుపు రంగు గల టీ షర్టు మరియు బ్లూ గీతలు కలిగిన రంగు గల లుంగీ ధరించి ఉన్నాడని, ఎవరికైనా మృతుడి వివరాల గురించి సమాచారం తెలిసిన వెంటనే 8712686036 నెంబర్ కు తెలపాలని ఎస్సై తెలిపారు.

